18వ వార్డులో సూపర్ సిక్స్ కార్యక్రమం

విశాలాంధ్ర-తాడేపల్లి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభ నేని వెంకట్రావు సూచనల మేరకు మాజీ పట్టణ అధ్యక్షులు ఇట్టా పెంచల య్య ఆధ్వర్యంలో ఇంటింటికి సూపర్ సిక్స్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఇట్టా భాస్కర్, పట్టణ ప్రధాన కార్యదర్శి దారా దాసు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి మంగళగిరిలో టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి నారా లోకేష్‌ని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. టీడీపీ అధికారంలోకి వస్తే అమలుచేసే సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ప్రతి ఇంటికి ఏడాది మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లు, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి పథకాలు అందుతాయని వివరించారు. టీడీపీ, జనసేన, బీజేపీ అధికారంలోకి వస్తేనే ప్రతి కుటుంబానికి సంక్షేమం అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ కౌన్సిలర్ నిలిమదేవి, కంభం సాయిచంద్, కె.నాగలక్ష్మి, రాజేశ్వరి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు రంజాన్ తోఫా పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు :రంజాన్ మాసం సందర్భంగా ఖాసీం షరీఫ్, మస్తాన్‌వలి, చిన్న మస్తాన్‌వలి, షేక్ గౌస్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గుంటూరులోని మాజీ ఎమ్మెల్యే మస్తాన్‌వలి గృహంలో గురువారం నిరుపేదలకు రంజాన్ తోఫా పంపిణీ చేశారు. తొలుత మత పెద్దల చేత దువా చేయించారు. అనంతరం వారి చేతులు మీదుగా నిరుపేద కుటుంబాలకు తోఫాను అందజేశారు. ఈ కార్యక్రమ ంలో ముఫ్తీ జావీద్, అమీర్, జంషీద్, లింగంశెట్టి ఈశ్వరరావు, భవాని, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన, బీజేపీ ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర-తెనాలి : నేడు (శుక్రవారం) ఉదయం 11 గంటలకు గంగానమ్మపేటలోని యం.కన్వెన్షన్ హాలులో తెనాలి పట్టణ 5వ క్లస్టర్ పరిధిలోని 1,2,3,4,5,6 &38,39,40 వార్డుల క్లస్టర్ ఇన్‌ఛార్జ్, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, బూత్‌కన్వీనర్లు, వార్డుకౌన్సిలర్లు, ముఖ్యనేతలతో ఆత్మీయ సమావేశం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆదేశానుసారం ఈ ఆత్మీయ సమావేశం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో ఆలపాటి, తెనాలి అసెంబ్లీ ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్‌లు పాల్గొంటారని పేర్కొ న్నారు. సమావేశంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము.

రేపు రన్ ఫర్ జీసస్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: క్రీస్తు పునర్థాన దినాన్ని పురస్కరించుకొని మానవాళి శాంతి సమాధానం సుఖ సంతోషాలతో మను గడ సాగించాలనే ఉద్దేశంతో ఆరాధన క్రిస్టియన్ టీవీ ఛానల్ ప్రోత్సాహ ంతో దేశవ్యాప్తంగా ఈనెల 30వ తేదీన నిర్వహించే రన్ ఫర్ జీసస్ కార్యక్రమం గుంటూరు పట్టణంలో నిర్వహిస్తున్నట్లు రన్ ఫర్ జీసస్ కోఆర్డినేటర్, సెయింట్ మాథ్యూస్ వెస్ట్ పారిస్ పాస్టర్ రేవ. జి సతీష్ బాబు తెలియజేశారు. గురువారం స్థానిక వెస్ట్ పారిష్ చర్చ్ ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ కార్యక్రమం శనివారం ఉదయం 6 గంటలకు వెస్ట్ పారిస్ చర్చి నుండి ప్రారంభమై నగరంపాలెం, కలెక్టరేట్, ఎన్టీఆర్ స్టేడియం, లక్ష్మీపురం మీదుగా నార్త్ పారిష్ చర్చి దగ్గర ముగిస్తుందని తెలిపారు. ఏఈఎల్సీ సినడ్ బిషప్ రైట్ రేవ ఎస్.జె.బాబురావు, బొలేద్దు మాథ్యూస్, నెల్సన్, జాన్ పాల్గొన్నారు.

రిజిస్ట్రేషన్ లేని నర్సింగ్ హోమ్‌లపై కఠిన చర్యలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గుంటూరు వారి నుంచి రిజిస్ట్రేషన్ లేకుండా సేవలందిస్తున్న ప్రైవేట్ క్లినిక్‌లు, నర్సింగ్ హోమ్‌లు, డెంటల్ క్లినిక్, ప్రైవేట్ ఆసుపత్రులుపై చట్ట పరమైన చర్యలు తీసుకోబడతాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొర్ర విజయలక్ష్మి గురువారం పేర్కొన్నారు.

113 తాళ్ళూరులో చైతన్య గోదావరి బ్యాంక్ సదుపాయం

విశాలాంధ్ర-ఫిరంగిపురం: గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండల పరిధిలోని 113తాళ్ళూరు గ్రామంలో ఏర్పాటు చేసిన చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ కార్యాలయాన్ని ఆ సంస్థ శాఖ చైర్మన్ టి.కామేశ్వరావు గురువారం ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. గ్రామ రైతులు, ప్రజలు, ప్రాంత ప్రజలు నాయకులు అభిప్రాయల మేరకు 113తాళ్ళూరు గ్రామ ంలో శాఖ బ్రాంచ్ సౌకర్యం కల్పించినట్లు చైర్మన్ వెల్లడించారు. ఈ సదుపాయాన్ని రైతులు సద్వి నియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఆ బ్యాంకు శాఖ జన్‌రల్ మేనేజర్‌లు డా.బి. వి. రమణరావు, పి.మారుతీ రామ్, రీజనల్ మేనేజర్ చిరు మామిళ్ళ శ్రీనివాస్, 113 తాళ్ళూరు శాఖ బ్రాంచ్ మేనేజర్ జె.దుర్గాప్రసాదు, రైతులు, పాల్గొన్నారు.

ఓటర్లలో ఆత్మవిశ్వాసం నింపడానికే సీఐఎస్ఎఫ్ బలగం



విశాలాంధ్ర-తెనాలి : సామాన్య ఓటర్లలో ఆత్మ విశ్వాసం నింపటానికి సంఘ విద్రోహుల ఆట కట్టించడానికే తెనాలి గ్రామీణ పోలీసులు తమ పరిధిలోని గ్రామాలలో కేంద్ర పారిశ్రామిక భద్రతా దళాలతో సీఐఎస్ఎఫ్ కవాతు నిర్వహించారు. తాలూక ఎసై కోటేశ్వరరావు మాట్లాడుతూ తెనాలి డీయస్పీ యం.రమేష్ ఆదేశాలతో తెనాలి రూరల్ మండలంలో 2024 ఎలక్షన్ దృష్టిలో ఉంచుకొని జాకీర్ హుస్సేన్ నగర్ హాఫ్‌పేట, ఖాజీపేట, ఎరుకలపూడి గ్రామాలలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించామని అసాంఘికశక్తుల బెదిరింపులు ప్రలోభాలకు గురి చేసే వారి వివరాలు నిర్భయంగా తమ దృష్టికి తీసుకొని రావాలన్నారు.

త్రాగునీటి సమస్యల తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వేసవి కాలం దృష్ట్యా జూన్ నెలాఖరు వరకూ త్రాగునీటి సమస్య తలెత్తకుండా అవసర మైన చర్యలు తీసుకోవాలని, సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను సంబంధిత శాఖల అధికా రులు సమన్వయంతో పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ వేణు గోపాల్ రెడ్డి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో త్రాగునీటి సరఫరాపై సంబంధిత శాఖల అధికారులతో జరిగిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ సమ్మర్ స్టోరేజి ట్యాంకులు అన్నిటినీ పూర్తిగా నీటితో నింపాలని, తాగునీటి పథకాల నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఆర్డబ్ల్యు ఎస్, మున్సి పల్ నీటి సరఫరా విభాగాల అధికా రులను ఆదేశించారు. గ్రామాల్లో పంచా యితీ సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసి స్టెంట్లు ప్రతిరోజు త్రాగునీటి సరఫరాను పరిశీలిస్తు, త్రాగునీటి సమస్య ఉత్పన్న మయ్యే పరిస్థితులను వారం ముందే గుర్తించి, నివారణకు సంబంధిత శాఖలకు సమాచారం అందించేలా పంచాయితీ, జిల్లా పరిషత్ అధికారులు స్పష్టమైన ఆదే శాలు జారీ చేయాలన్నారు. నాగార్జున సాగర్ కుడి కెనాల్ ద్వారా త్రాగునీటి చెరువులకు ఏప్రిల్ 8వ తేదీన నీటిని విడుదల చేసే అవకాశం ఉన్నందున కెనాల్ చివర ఉన్న గ్రామాల చెరువులు పూర్తిస్థాయిలో నింపుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాల న్నారు. సమావేశంలో ఆర్‌డబ్లుఎస్ ఎస్‌ఈ సురేష్, ఇరిగేషన్ ఎస్‌ఈ ఉమా మహేశ్వరరావు, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ ఎస్‌ఈ శ్రీనివాస్, భూగర్భ జలవనరు శాఖ డిప్యూటీ డైరెక్టర్ వంద నం, సీపీడీసీఎల్ ఎస్‌ఈ మురళీకృష్ణ యాదవ్, నగరపాలక సంస్థ ఎస్‌ఈ శ్యాం సుందర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా వేదిక అభ్యర్థులను గెలిపించా లని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుప తయ్య అన్నారు. గురువారం మంగళగిరి సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. చిన్ని తిరుపతయ్య తన ప్రసంగానికి కొన సాగిస్తూ దేశంలో మతోన్మాద బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా భారతదేశ వ్యాప్తంగా ఇండియా కూటమి ఏర్పడిందని అన్నారు. ఈ ఇండియా కూటమి నుంచి పోటీ చేసే అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. 10 సంవత్సరాల బీజేపీ పాలనలో భారత రాజ్యాంగం ధ్వంసం చేసే విధంగా పరిపాలన ఉందని అన్నారు. సీపీఎం సీనియర్ నాయకులు జేవీ రాఘవులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు మూడు బీజేపీ జపం చేస్తున్నాయని విమర్శించారు. బీజేపీ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిం దని విమర్శించారు. ప్రత్యేక హోదా రాష్ట్రానికి ఇవ్వలేదని అన్నారు. విభజన హామీలను అమల పరచలేదని విమర్శించారు. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే అసెంబ్లీకి, పార్ల మెంట్‌కు కార్మిక వర్గ, రైతాంగ ప్రతినిధులు ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజా పోరాటాలను బయట నిర్వహి స్తుంటే చట్ట సభల్లో మాట్లాడే ప్రజాప్రతినిధులను కూడా ప్రజలు ఎన్నుకోవాల్సిన అవసరం ఆసన్నమైంద న్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మంగళగిరి అసెంబ్లీ నియో జకవర్గం నుంచి మంగళగిరి ఇండియా కూటమి అభ్యర్థి ఉంటాడని, అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి జాలాది జాన్‌బాబు, సీపీఎం సీనియర్ నాయ కులు జొన్న శివశంకరరావు, పి.బాలకృష్ణ, గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎస్ చంగేయ్య, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలాజీ, పట్టణ నాయకులు ఎస్.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు పాలనలో మార్పు కోరుకుంటున్నారు

విశాలాంధ్ర-తెనాలి : జగన్మోహనరెడ్డి పాలనతో రాష్ట్ర ప్రజలు విసుగెత్తి పాలనలో మార్పు కోరుకుంటున్నారని గుంటూరు పార్లమెంటు టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గురువారం తెనాలి కొత్తపేటలో టీడీపీ ఎన్నికల కార్యాలయం ప్రారంభనాంతరం మాట్లాడారు. యువత ఉపాధి కోసం అడిగితే గంజాయి ఇస్తున్నారని, రాష్ట్ర ప్రకృతి వనరులను ఇసుక, గ్రానైటు, బాక్సైట్, గ్రావెల్‌ను ఇష్టారీతిన తవ్వేసి రాష్ట్ర అభివృద్ధిని 40-50 ఏళ్ళు వెనక్కి మళ్ళించినారని, తాము అధికారం చేపట్టిన వెంటనే రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు మెరుగుపరచి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. బాబు ముందు చూపుతో చేపట్టిన పట్టి సీమతో రైతుల కష్టాలు కొంతమేర వెసులుబాటు చేకూరుతుందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ విద్యావంతుడు మాతృ దేశవృద్ధి కోసం తపించే యువకుడు యంపిగా దొరకడం మనందరి అదృష్టమని తాము తెనాలికి రైల్వే, ఇతర మౌళిక సదుపాయాల కల్పన విషయంలో కేంద్రంతో మాట్లాడి పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడుపుతామన్నారు.

టీడీపీ కూటమికి ఎమ్మార్పీఎస్ మద్దతు బాధాకరం

విశాలాంధ్ర-మంగళగిరి: సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ కూటమికి ఎమ్మార్పీఎస్ మద్దతు ఇవ్వటం చాలా బాధాకరమని మంగళగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంతేటి జీవన్ సాగర్ విమర్శించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లా డారు. దళితులలో ఎవరు పుట్టాలని కోరుకుంటారనే చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలను ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలో ఉన్నప్పుడు కారంచేడు, నీరుకొండ దళితులపై హింసాత్మక దాడులు జరిగాయన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను, భారతదేశ ఉప ప్రధానిగా బాబు జగ్జీవన్ రామ్ ను, ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్యలకు ప్రాధాన్యత ఇచ్చిన విషయంను సురేష్ గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని, ఎమ్మార్పీఎస్ సోదరులు మరోసారి పునరాలోచన చేసి కాంగ్రెస్‌కు మద్దతుగా నిలబడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కురగంటి చిక్కయ్య, మరియదాస్, శివాజీ పాల్గొన్నారు.

రాక్షస పాలన అంతమొందించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి పట్టణం 8వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అలుగూరి రాజశేఖర్ అధ్యక్షతన గురువారం జరిగిన సమావేశానికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు మాట్లాడుతూ ప్రభుత్వం అలంబిస్తున్న విధానాలతో ప్రజల పరిస్థితి దయనీయంగా మారిందని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చి ప్రజల ప్రాణాలు దీనికి ఉదాహరణ కడప జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరంలో చేనేత కార్మికుడు పాల సుబ్బారావుతో సహా భార్య కుమార్తె ముగ్గురు ఆత్మహత్య ఉదాహరణ అని, ప్రభుత్వం ప్రజలకు రూపాయి ఇచ్చి వారి వద్ద నుంచి రూ.100లు లాగేసుకుంటుందని విషయాన్ని ప్రజలకు తెలిపి ఈ రాక్షసుల పాలనకు అంతం సమాయత్వం కావాలని పిలుపునిచ్చారు. టీడీపీ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి ఎమ్మెల్యే అభ్యర్థి నారా లోకేష్‌ను, ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అత్యధిక మేజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమానికి మంగళగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, గుంటూరు పార్లమెంటరీ పద్మశాలీయ సాధికార సమితి సభ్యులు వంగర పెద లక్ష్మయ్య, వార్డు ప్రధాన కార్యదర్శి జొన్నాదుల నాగమల్లేశ్వరరావు, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సెలవు రోజుల్లో కూడా విద్యుత్ బిల్లులు చెల్లించే ఏర్పాటు

విశాలాంధ్ర-తెనాలి : నేడు గుడ్‌ఫ్రైడే (శుక్రవారం మరియు ఆదివారం) సెలవు దినములు అయినప్పటికి తెనాలి డివిజన్ పరిధిలోని అన్ని విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల వద్ద వినియోగదారుల సౌకర్యా ర్థం విద్యుత్ బిల్లులు చెల్లించే ఏర్పాటు చేసినట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి.వి.చిరంజీవి తెలిపారు. వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించవలసిందిగా కోరారు. వినియోగదారులు ఆన్‌లైన్ విధానంలో వైబ్‌సైట్ ద్వారా మరియు మొబైల్ యాప్ ద్వారా కూడా సులభంగా విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని తెలిపారు. సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి సహకరించగలరని విజ్ఞప్తి చేశారు.

ప్రజల బలమే మా బలం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తూర్పు నియోజకవర్గ పరిధిలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజల బలమే తమ బలమని తూర్పు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి షేక్.నూరి ఫాతిమా అన్నారు. పేదలకు అండగా నిలుస్తున్న తమని రాజకీయంగా ఎదుర్కోలేక బీజేపీ, టీడీపీ, జనసేన కూటములుగా ఏర్పడి కలిసి పోటీ చేస్తున్నాయని ఎద్దేవా చేశారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఆ కూటమిని తూర్పు నియోజకవర్గంలోని పీకల వాగులో కలిపేయాలని పిలుపునిచ్చారు. గురువారం నియోజకవర్గంలోని 11వ డివిజన్ ఆనందపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాజకీయంగా ముస్తఫా కుటుంబాన్ని ఎదుర్కోలేక ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై తమపై దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ద్వారా తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనని ఆశీర్వదించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అబిద్, వైసీపీ నాయకులు గౌస్, బుజ్జి, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించే సమయం ఆసన్నమైంది

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సంక్షేమ పాలన అంటూ మసిబూసి మారెడుకాయ చేస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించే సమయం ఆసన్నమైందని జనం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కంభం ఆనంద్‌కుమార్ హెచ్చరించారు. గురువారం ఏసీ కళాశాల ఎదురుగా ఉన్న అంబేడ్కర్ భవనం నందు కంభం ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో 'ఆత్మ గౌరవ సభ' నిర్వహించారు. కంభం ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలుపై వైసీపీ ప్రభుత్వం కపట ప్రేమ ఒలకబోస్తుందని ఎద్దేవా చేశారు. ఎస్సీలకు అందాల్సిన నిధులు ప్రభుత్వం దారిమళ్ళించిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ నాలుగున్న సంవత్సరాల కాలంలో కనిపించకుండా మళ్ళీ ఇప్పుడు ఎన్నికల సమయంలో ఏసీ బస్సులో వచ్చి మాయ చేసేందుకు వస్తున్నారని పేర్కొన్నారు. మన రాష్ట్ర అభివృద్ధి ఏ పార్టీతో సాధ్యమవుతుందో ఆ పార్టీకే ఓటు అనే ఆయుధం ద్వారా మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని సూచించారు. జనం పార్టీ జాతీయ అధ్యక్షులు రవిబాబు, పాల్గొన్నారు.

వైసీపీ పాలనకు స్వస్తి

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనకు ప్రజలు స్వస్తిపలకబోతున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి అన్నారు. స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వైసీపీ అరాచక పాలనలో ఉద్యోగులు, కర్షకులు, కార్మికులు తల్లడిల్లిపోయారన్నారు. జగన్ రెడ్డి పాలనలో ఏపీ ప్రజలు చాలా కష్టాలుపడ్డారని, వ్యవస్థలో మార్పు, విధానాల్లో మార్పును రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారన్నారు. వైసీపీ అధికారంలోకి రావడమే తరువాయి రైతాంగం దుర్భర జీవితం గడుపుతూ పండిన పంటకు గిట్టుబాటు ధర లేక కుదేలైపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళను నిట్టనిలువునా ముంచి వారి భవిష్యత్‌తరాలకు కూడా కోలుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. ప్రజలు కూటమిని గెలిపించి రాష్ట్రాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయుడు ఓంకార్, రావిపాటి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి ఓటేస్తే విధ్వంసమే

విశాలాంధ్ర-గుంటూరు : రాష్ట్రంలో జనం బాగుండాలంటే జగన్ దిగిపోవాలని టీడీపీ పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ తెలిపారు. అర్బన్ పార్టీ కార్యాలయంలో గురువారం ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని బతికించుకోవాలంటే ఎన్నికల్లో వైసీపీని చిత్తుగా ఓడించాలన్నారు. రాష్ట్రంలోని వనరులను దోపిడీ చేసి అభివృద్ధిని పట్టించుకోలేద న్నారు. సైకో పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. రాష్ట్రంలో అభి వృద్ధి, సంక్షేమం, ఉపాధి, మహిళ సంక్షేమం, రైతుల సంక్షేమం టీడీపీతోనే సాధ్యమని అన్నారు. టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం సాధ్యమని చెప్పారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

అభ్యర్థుల ఖర్చులను సక్రమంగా నమోదు చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయపార్టీలు, అభ్యర్థుల ఖర్చులను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు సమర్థవంతంగా పనిచేస్తు సక్రమంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో ఎన్నికల ఎక్స్పెండిచర్ పై పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గాలకు నియమించిన అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు, అకౌంటింగ్ టీం అధికారులతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ అసిస్టెంట్ ఎక్స్పెం డిచర్ అబ్జర్వర్లు ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, వీడియో సర్వేలెన్స్ తదితర టీంలను సమన్వయం చేసుకుంటూ రాజకీయ పార్టీలు, అభ్యర్థుల ప్రచార ఖర్చులను నమోదు చేయాలన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, ఎక్స్పెండిచర్ కమిటీ నోడల్ అధికారి శివరామకృష్ణ, జిల్లా ఖజానా శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజగోపాల్, గ్రీవెన్స్ రీడ్రెసెల్ కమిటీ కన్వీనర్ హరిహరనాథ్, ఐటీ నోడల్ అధికారి రఘు, అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు, అకౌంటింగ్ టీం అధికారులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్‌ల ఏర్పాట్లను పరిశీలించిన జేసీ

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గములో ఎన్నికల విధులు నిర్వహించు టకు కేటాయించబడిన సిబ్బందికి శిక్షణ కోసం వచ్చు వారికి కేటాయించు రూములను రిటర్నింగ్ అధికారి గుంటూరు జిల్లా సంయుక్త కలెక్టర్ రాజకుమారి గణియా మంగళగిరిలోని నిర్మల ఫార్మసీ కళాశాలలోని క్లాస్ రూములను పరిశీలించుట జరిగినది. ఈవీఎంలు భద్రపరుచుటకు స్ట్రాంగ్ రూమ్స్ ఏర్పాట్లను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఈవీఎంల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సార్వత్రిక ఎన్నికల్లో ఈవిఎంల వినియోగం పై ఎన్నికల విధులు కేటాయించబడిన అధికారులు సమగ్ర అవగాహన కల్గి ఉండాలని, అందుకు తగిన శిక్షణ అందిస్తామని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) కీర్తి చేకూరి తెలిపారు. గురువారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో సెక్టోరల్, రూట్ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులకు ఈవిఎంల నిర్వహణపై డెమో ఈవిఎంల ద్వారా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్ల ద్వారా జీఎంసి కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రత్యేక శిక్షణ అందిస్తామని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈవిఎంల పనితీరుతో పాటుగా ఎన్నికల నిర్వహణలో అవసరమయ్యే పిఓ డైరీ, 17సి, వివిధ రకాల ఫారాల గూర్చి సమగ్రంగా తెలుసుకొని ఉండాలని పేర్కొన్నారు. శిక్షణలో ఏఆర్ఓలు సునీల్, భీమరాజు, సెక్టోరల్ అధికారి శ్రీధర్, మేనేజర్ ఎస్.ఎన్.ప్రసాద్, సెక్టోరల్, రూట్ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

మంగళగిరి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా శృంగారపాటి బాల మురళీకృష్ణ

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి బార్ అసోసియేషన్‌కు గురువారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా శృంగారపాటి బాలమురళీకృష్ణ తన సమీప ప్రత్యర్థి వేమూరి రత్న ప్రసాద్‌పై ఏడు ఓట్ల ఆధిక్యతతో గెలుపొందడం జరిగింది. ఉపాధ్యక్షులుగా కుదారి శేఖర్ బాబు తన సమీప అభ్యర్థి తోట నరసింహారావుపై మూడు ఓట్ల తేడాతో గెలుపొందడం జరిగింది. ప్రధాన కార్యదర్శులుగా మాలపాటి సురేంద్రబాబు, రెంటపల్లి రాజేష్ ఇద్దరు పోటీ పడగా సమాన ఓట్లు రావడంతో చెరో ఆరు నెలలు పదవిలో కొనసాగేటట్లు ఎన్నికయ్యారు. కాగా ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ తాతా సాంబశివరావు, ట్రెజరర్‌గా సూరబోయిన మురళీకృష్ణ, మహిళా సెక్రటరీగా వింజమూరి భారతీదేవి, లైబ్రరీ సెక్రటరీగా స్వరూపారాణి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా గుర్రం రామారావు, అలాగే 15 మంది ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికకావడం జరిగింది. మంగళగిరి బార్ అసోసియేషన్‌లో గెలు పొందిన వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు వాకా రామగోపాల్ గౌడ్, గుజ్జర్లపూడి జాన్ బాబు, కె.బాబు అంబేద్కర్, ఎండీ సౌకత్ హుస్సేన్, జొన్నాదుల లెనిన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాగళంను ఇంటింటికి తీసుకువెళ్ళండి

విశాలాంధ్ర-గుంటూరు : ప్రజాగళం కార్యక్రమాన్ని క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జ్‌లు ఇంటింటికి తీసుకువెళ్ళి వివరించాలని టీడీపీ జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ అన్నారు. స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో తాడికొండ నియోజకవర్గ ప్రజాగళం సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా తెనాలి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ యువత భవితకు కావాల్సిన నమ్మకం, భరోసాను జగన్ రెడ్డి ఇవ్వలేదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించబోతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బేతపూడి విజయ్ శేఖర్, బ్రహ్మయ్య, దామినేని శ్రీనివాసరావు, కంచర్ల శివరామయ్య, మండవ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వాన్ని చాటిన 'స్నేహ హస్తాలు'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్నేహానికి మించిన బంధం మరేది ఉండదని, అది ఖండాంతరాలు దాటినా వారి హృదయాలలో పదిలంగా పేగు బంధంలా పెనవేసుకుని ఉంటుందని మరొకసారి చాటి చెప్పారు 'స్నేహ హస్తాలు' స్వచ్ఛంద సంస్థ మిత్రులు. అమృతలూరు మండలం ప్యాపర్రు గ్రామానికి చెందిన పేద పూజారి పొన్నూరు శ్రీనివాసరావు గుండెకు నాలుగు వాల్స్ మూసుకుపోగా ఆపరేషన్ ఖర్చులకు అదే గ్రామానికి చెందిన అమెరికన్ సిటిజన్ గడ్డిపాటి షర్మిల స్పందించి స్నేహ హస్తాలు సభ్యురాలుగా తన తోటి స్నేహితుల సహకారంతో 9 లక్షల రూపాయలు పైగా ఆర్థిక సహాయం ట్రస్టీ దండమూడి విజయ్ ద్వారా భార్య సౌజన్య, కుటుంబ సభ్యులకు గురువారం అరండల్‌పేటలో ఉన్న వారి బంధువులకు అందజేశారు. ట్రస్టీ దండమూడి విజయ్ మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, చార్టెడ్ అకౌంటెంట్స్‌తో 'స్నేహ హస్తాలు' స్వచ్ఛంద సంస్థ కుల మతాల కతీతంగా సేవా దృక్పథంతో ఏర్పాటు చేశామన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో 202 పాఠశాలలను దత్తత తీసుకుని 12,500 మంది విద్యార్థులకు ఆర్థిక సహకారం అందించటం ద్వారా జీవితంలో స్థిరపడేటట్లు చేశామని, వారిలో అనేకమంది తిరిగి స్నేహ హస్తాలకు సపోర్టు ఇస్తున్నట్లు తెలియజేశారు. గ్రామాలలో వైద్య శిబిరాలు, పర్యావరణం పరిరక్షణ వంటి చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్ట్ ఎంవీ రావు, కార్యదర్శి ఎ. బాలమురళీ కృష్ణ, కో-ఆర్డినేటర్ టి. కరిముల్లా, కౌశిక,ఇందుప్రియ పాల్గొన్నారు.

ప్రతి పౌరుడు సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలి

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : మహనీయులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించిన ప్రతి పౌరుడు సమాజం పట్ల బాధ్యత కలిగి ఉండాలని ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ కె.రాంజీ తెలిపారు. గురువారం ప్రత్తిపాడు మండల పరిధిలోని యనమదల గ్రామ పరిధిలో ఉన్న గుంటూరు ఇంజనీరింగ్ కళాశాలలో 16వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ కె.రాంజీ, గౌరవ అతిధిగా సినీనటులు పృథ్వి విచ్చేసారు. కళాశాల విద్యార్థులచే గౌరవవందనం స్వీకరించి కళాశాల వార్షికోత్సవాన్ని జ్యోతి ప్రజ్వల నతో ప్రారంభించారు. సినీనటులు పృథ్వి మాట్లాడుతూ నేడు విద్యార్థులు చదువుకునే సమయంలో సోషల్ మీడియా మత్తులో పడి తమ జీవితాలను పాడుచేసుకోవద్దని, తమ తల్లిదండ్రుల కలలను నేరవేర్చి కష్టపడి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కోయి శేఖర్, అకాడమిక్ డైరెక్టర్ గోగినేని సాంబశివ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకోటయ్య తదితరులు పాల్గొన్నారు. జబర్దస్త్ కళాకారులూ శాంతి శ్వరూప్, దొరబాబు, రైసింగ్ రాజు, హరిత విచ్చేసి విద్యార్థులతో సందడి చేసారు.

UNITY Small Finance Bank | **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: బసంత్‌లోక్, వసంత్ విహార్, న్యూఢిల్లీ-110057
కార్పొరేట్ ఆఫీస్: సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలీనా, శాంటాక్రూజ్ (ఇ), ముంబై-400 098

డిమాండ్ నోటీసు సెక్షన్ 13(2) కింద

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీఇంటరెస్ట్ చట్టం, 2002 ("చట్టం") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 ("నియమాలు") కింద

యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంక్") యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు,చట్టంలోని నిబంధన3తో చదివే సెక్షన్ 13 (12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సంబంధిత నోటీసుల్లో పేర్కొన్నట్లు మొత్తం బకాయిలను సదరు నోటీసు అందిన తేదీ నుంచి 60రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా పిలుపునిస్తూ.. చట్టంలోని సెక్షన్13(2) కింద ఈ కింది రుణగ్రహీత(లు)కు డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. కొన్ని నోటీసు(లు) పోస్టల్ రిమార్క్‌ల ప్రకారం అందించబడనందున, సదరు నోటీసు(లు)ను ప్రత్యామ్నాయ సేవా విధానం అనగా వార్తాపత్రికలలో ప్రచురించడం ద్వారా రుణగ్రహీత(లు)కు అందజేయడమైనది.

క్ర. సం.	రుణఖాతా వివరాలు	హామీగా పెట్టిన ఆస్తులు
1.	1. రుణగ్రహీత(లు) పేరు: 1) సాయి గణేష్ ట్రేడర్స్ (రుణగ్రహీత) 2) బొల్లా శ్రీనివాసరావు (సహ-రుణగ్రహీత & తనఖాదారు) 3) బొల్లా శైలజ (సహ రుణగ్రహీత) మంజూరు తేదీ: 22/02/2023 రుణ ఖాతా సంఖ్య:- USFBVJWLOAN000005007962 రుణం మొత్తం: రూ. 12,31,458/- ఎన్‌పీఏ తేదీ: 03/03/2024 డిమాండ్ నోటీసు తేదీ: 06/03/2024 (09/03/2024న పంపబడింది) డిమాండ్ నోటీసు మొత్తం: రూ. 13,00,805.54/- (04/03/2024 నాటికి) మరియు వడ్డీ & ఇతర ఛార్జీలు	పల్నాడు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, సత్తెనపల్లి సబ్ జిల్లా, ముప్పాళ్ల మండలం, తొండపి గ్రామ పంచాయతీ ఏరియా, తొండపి గ్రామ కంఠం, డి.నం.204-1లో ఉన్న 70.77 చదరపు గజాల స్థలంతో డోర్‌నం.5-22 ఆధారంగా ఉన్న ఆర్‌సిసి దాబా ఇల్లుతో కూడిన స్థిర ఆస్తి మొత్తంగా. హద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు: పంచాయతీ బజార్ 13, దక్షిణం: ఈ ఆస్తి మరియు చింతపల్లి శ్రీనివాసరావు ఆస్తి మధ్య ఉమ్మడి గోడ 49, పడమర: చల్లా రామకోటయ్య ఆస్తికి అనుకుని ఈ ఆస్తి యొక్క గోడ 13, ఉత్తరం: చల్లా రామకోటయ్య ఆస్తికి అనుకుని ఈ ఆస్తి యొక్క గోడ 49, ఈ సరిహద్దుల పరిధిలో ఆర్‌సిసి దాబా ఇంటితో 70.77 చదరపు గజాల విస్తీర్ణం.
2.	2. రుణగ్రహీత(లు) పేరు: 1) విస్మిల్లా విర్యానీ పాయింట్ (రుణగ్రహీత) 2) వినయ్ కుమార్ గేరా (సహ-రుణగ్రహీత) 3) గేరా పరం జ్యోతి (సహ రుణగ్రహీత & తనఖాదారు) మంజూరు తేదీ: 21/03/2023 రుణ ఖాతా సంఖ్య:- USFBVJWLOAN000005009127 రుణం మొత్తం: రూ. 15,20,191/- ఎన్‌పీఏ తేదీ: 03/03/2024 డిమాండ్ నోటీసు తేదీ: 06/03/2024 (09/03/2024న పంపబడింది) డిమాండ్ నోటీసు మొత్తం: రూ. 15,95,145.70/- (04/03/2024 నాటికి) మరియు వడ్డీ &ఇతర ఛార్జీలు	బాపట్ల జిల్లా, మంతెనవారిపాలెం సబ్ జిల్లా, నాగారం మండలం, ఐదుపల్లి గ్రామ శివారు, తాడివాకవాని పాలెం, ఈదుపల్లి గ్రామం, ఎస్.నం. 177/1లో ఉన్న 145.2 చదరపు గజాల విస్తీర్ణపు స్థలంలో 240 చదరపు అడుగుల ఏసిసి షీట్ పైకప్పు ఇంటి స్థిర ఆస్తి మొత్తంగా. హద్దులు: (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): ఉత్తరం: చల్లపల్లి ప్రకాష్‌రావు ఆస్తి, దక్షిణం: తాకోల విజయభాస్కర్ ఆస్తి, తూర్పు: బజార్, పడమర: గేర వినయ్‌కుమార్ ఆస్తి. ఈ సరిహద్దుల పరిధిలోని 145.2 చదరపు గజాలు లేదా 121.28 చదరపు మీటర్ల విస్తీర్ణంలో 240 చదరపు అడుగుల ఏసీసీ పైకప్పు ఇల్లు.

పైన పేర్కొన్న బకాయిలను 60 (అరవై) రోజుల వ్యవధిలో తిరిగి చెల్లించడంలో విఫలమైతే, చట్టంలోని నిబంధనల ప్రకారం పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తులను నిర్బంధంలోకి తీసుకోవడానికి దిగువ సంతకందారు బద్ధులవుతారు. చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం ఇక్కడ సూచించిన ఏదైనా హామీగా పెట్టిన ఆస్తి యొక్క విక్రయం, లీజు లేదా మరోవిధంగా వ్యవహరించడం లేదా బదిలీ చేయడం నుండి మీరు నిరోధించబడ్డారని దయచేసి గమనించండి. ఈ నిబంధన యొక్క ఏదైనా ఉల్లంఘన చట్టం ప్రకారం నేరం మరియు శిక్షార్హమైనది. డిమాండ్ నోటీసు నకలు ఈ కింద సంతకం చేసిన వారి వద్ద అందుబాటులో ఉంది. రుణగ్రహీతలు (లు) కోరుకున్నట్లయితే, సాధారణ కార్యాలయ పని వేళల్లో ఏదైనా పని దినాన దిగువ సంతకం దారు నుంచి దానిని సేకరించవచ్చు.

ప్రదేశం: గుంటూరు, ఆంధ్రప్రదేశ్
తేదీ: 29/03/2024

సం/- (అధీకృత అధికారి),
యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

CHANGE OF NAME

I, **CHITTEPU SRIDHARA REDDI** (Old Name), S/o. **CHITTEPU BALI REDDI**, Resident of Door No.78-2-229/F.F, Thunuguntla Vari Street, Lalapet, Guntur - 522003, Guntur District, Andhra Pradesh. I have changed my name as **CHITTEPU SRIDHAR REDDY** (New Name) S/o. **CHITTEPU BALI REDDI**. Hereafter my name is known as **CHITTEPU SRIDHAR REDDY** (New Name) S/o. **CHITTEPU BALI REDDI**.

A.L. College of Education, Guntur (Co-Education)
(Recognized by NCTE and Affiliated to ANU, Guntur, A.P.)
Lodge Centre, Guntur - 522 002, Ph : 9440155164

B.Ed., Spot Admission Notification - Category A Seats

Application are invited from eligible candidates for the academic year 2023-2024 B.Ed. spot Admission (Category "A" leftover seats). Application forms are available from College Office. Last date of Submission of applications is **03-04-2024**. Selection will be made as per the APSCHE Guidelines.

Guntur
Date: 28-03-2024

Sd/- Dr. M. Esther Suneela
Principal

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటీ, రాజేంద్రనగర్ 2వ లైను, డోరు నెం. 3-28-18/130రు కాపురస్తులు **షేక్ మునీర్ బాషా గారి భార్య షేక్ హబీబ (సెల్: 96669 12696)** అను నేను నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం. **U7850064** ఒరిజినల్‌ను **ది.20-03-2024**న నా ఇంటి వద్ద బృందావన గార్డెన్స్ సెంటర్‌కు జిరాక్సు కోసం వెళ్ళుచుండగా పోగొట్టుకున్నాను. ఎవరికైనా సదరు పాస్‌పోర్ట్ దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటీ, రాజేంద్రనగర్ 2వ లైను, డోరు నెం.3-28-18/130రు కాపురస్తులు **షేక్ భాశిం బుదే గారి కుమారుడు షేక్ మునీర్ బాషా (సెల్: 9666912696)** అను నేను నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం. **U7850518** ఒరిజినల్‌ను **ది.20-03-2024**న నా ఇంటి వద్ద బృందావన గార్డెన్స్ సెంటర్‌కు జిరాక్సు కోసం వెళ్ళుచుండగా పోగొట్టుకున్నాను. ఎవరికైనా సదరు పాస్‌పోర్ట్ దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

సార్వత్రిక ఎన్నికల్లో రెండు రాష్ట్రాల అధికారులు సమన్వయంతో పనిచేయాలి

విశాలాంధ్ర బ్యూరో-పల్నాడు: అంతర్ రాష్ట్ర సరిహద్దు జిల్లాల యంత్రాంగాల సమన్వయంతో సార్వత్రిక ఎన్నికలను విజయ వంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలని అంతరాష్ట్ర సరిహద్దు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర అధికారులు పిలుపునిచ్చారు. లోకసభ ఎన్నికల సందర్భంగా అంతర్రాష్ట్ర సరిహద్దుల గుండా మద్యం, డబ్బు, విలువైన ఆభరణాలు, మత్తుమందు వంటి వాటి సరఫరాను నిరోధించడంలో భాగంగా అంతర్రాష్ట్ర జిల్లాల అధికారులతో సమన్వయంతో ఈ ఎన్నికలలో సైతం పనిచేసి లోక్‌సభ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించాలని రెండు రాష్ట్రాల అధికారులు అభిప్రాయపడ్డారు. నల్గొండ జిల్లా దామరచర్ల మండలం, వాడ పల్లి ఇండియన్ సిమెంట్స్ సమావేశ మందిరంలో గురువారం అంతర్ రాష్ట్ర సరిహద్దు జిల్లాల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. పల్నాడు జిల్లా కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టుల గుండా మద్యం, డబ్బు, విలువైన వస్తు వులు సరఫరా కాకుండా సమన్వయంతో పనిచేసి అరికట్టాలని కోరారు. నల్గొండ జిల్లా ఎస్పీ చందనా దీప్తి, సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే, పల్నాడు ఎస్పీ రవిశంకర్‌లు మాట్లాడుతూ మూడు జిల్లాల పోలీస్ యంత్రా ంగం ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఎలాంటి సమాచారమైన ఒకరికొకరు చేరవేసుకోవాలని సూచించారు. సమావే శానికి నల్గొండ జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, పల్నాడు, సూర్యాపేట జిల్లాల రెవెన్యూ అధికారులు, పోలీసు అధికా రులు, ఎక్సైజ్, జీఎస్టీ, ట్రాన్స్పోర్ట్ తదితర శాఖల అధికారులు హాజరయ్యారు.

కేజ్రీవాల్ అరెస్ట్ పై సీపీఐ కార్యాలయంలో నేతల ప్రసంగాలు

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక సీపీఐ కార్యాలయంలో గురువారం ఉదయం అరెస్టును ఖండిస్తూ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి పలనాడు జిల్లా కార్యదర్శి ఆమ్ ఆద్మీ పార్టీ పులిమల రూబెన్ అధ్యక్షత వహించారు. ముం దుగా భగత్‌సింగ్ రాజగురు సుఖదేవ్‌లకు ఘనమైన నివాళులర్పించి జోహార్లు చెప్పారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కల్లూరి బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీ ఎన్డీఏలో చేరినందున కచ్చగట్టి అవినీతిపై పోరాడి నెగ్గి జాతీయ పార్టీగా ఎదుగుతున్న జాతీయ కన్వీనర్ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పై అక్రమంగా తప్పుడు కేసు బనాయించి, అరెస్టు చేయడం అనాగరికం అన్నారు. బీజేపీ జేబు సంవత్సరగా పని చేస్తున్న ఈ డీసీబీఐ కేంద్ర ప్రభుత్వ సంస్థలు దేశంలో ప్రతిపక్షా పార్టీల నాయకుల పై దాడులు చేయించి, భయభ్రాంతులకు గురిచేస్తూ ఎన్డీఏ కూటమిలో చేర్చుకుంటున్నారు. భయపడని వారిపై కేసులు పెట్టి జైలుకు పంపే కార్యక్రమాలు కొనసాగిస్తున్నారు. భారత బచావో కృష్ణ గుంటూరు జిల్లాల కార్యదర్శి కోలా నవజ్యోతి మాట్లాడుతూ భారత రాజ్యాం గాన్ని కాపాడుకోవాలని భిన్న అభిప్రా యాలు ఉన్నప్పటికీ మతతత్వ వ్యతిరేక శక్తులన్నీ ఐక్యంగా మోడీని ఇండియా కోటను ఓడించాలని పిలుపునిచ్చారు. పీడీఎం నాయకులు, రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరరావు, ఎంఐఎం విను కొండ పట్టణ అధ్యక్షుడు బాజీ ఎమ్మార్పీ ఎస్, పెట్టిపోయిన ప్రసన్నకుమార్, రాష్ట్ర గిరిజన సంఘ రాష్ట్ర నాయకులు కోట నాయక్, ఏపీసీఎల్సి నాయకులు పేరయ్య, సీపీఐ జిల్లా కార్యదర్శి భూదాల శ్రీనివాసరావు, సీపీఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర నాయకులు తోట ఆంజనేయులు పాలొన్నారు.

ఏప్రిల్ 3న మంత్రి అంబటి ఆధ్వర్యంలో ఇఫ్తార్

విశాలాంధ్ర-సత్తెనపల్లి : జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆధ్వర్యంలో సత్తెనపల్లి పట్టణంలో నియోజకవర్గ స్థాయిలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయనున్నారు. ఏప్రిల్ నెల 3వ తేదీన జరగనున్న భారీ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఈద్గా స్థలాన్ని రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి పరిశీలించారు. గురువారం ఆయన స్థానిక ముస్లిం మైనారిటీ నాయకులతో కలిసి ఇఫ్తార్ విందు కార్యక్రమంపై చర్చించారు. 3వ తేదీన జరిగే ఇఫ్తార్ విందుకు తీసుకోవలసిన కార్యాచరణను వారికి వివరిం చారు. ఐదులాంతర్ల సెంటర్లో ఇటీవల ప్రమాదవ శాత్తు మృతి చెందిన మాబు కరిముల్లా కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. మున్సిపల్ నాయ కులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వైసీపీ అనుబంధ సంఘాలున్నారు.

సాగర్ మత్స్యకారుల కాలనీలను దత్తతు తీసుకున్న ఎంపీ

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : మాచర్ల మండలం విజయపురిసౌత్‌లోని సాగర్ క్యాంపు, డౌన్ మార్కెట్ మత్స్యకారుల కాలనీలను దత్తతు తీసుకుంటున్నట్లు నరసరావుపేట ఎంపీ, పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయులు ప్రకటించారు. గురువారం మాచర్ల మండలం విజయ పురిసౌత్, చింతల తండా గ్రామాల్లో ఆయన పర్యటించారు. అనంతరం 50 మత్స్యకారులు, 40 గిరిజనుల వైసీపీ కుటుంబాలు ఎంపీ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక మసీదుకు చేరుకొని ముస్లిం మైనారిటీలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ల మధుబాబు, టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.దారునాయక్, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పట్టణ వైసీపీ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడిగా రెడ్డిబోయిన ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర - వినుకొండ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వినుకొండ శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆశీస్సులతో వినుకొండ పట్టణ వైసీపీ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడిగా రెడ్డిబోయిన ప్రవీణ్ కుమార్ నియమితులయ్యారు. కార్యక్రమంలో నూజెండ్ల మండల వైసీపీ పార్టీ అధ్యక్షుడు నక్క నాగిరెడ్డి, మండల సీనియర్ నాయకులు కట్టెంపూడి పిచ్చయ్య, పల్నాడు జిల్లా యువజన విభాగ సెక్రటరీ కోట శివకుమార్, పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ మెంబర్ పెద్దేటి పొలేష్, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఇమాన్యుల్, తెలుగు బాప్టిస్ట్ చర్చ్ మాజీ అధ్యక్షులు చాట్ల రామయ్య, తదితరులు అభినందనలు తెలిపారు.

వినుకొండ చిత్రకారులకు జాతీయ అవార్డుల పంట

విశాలాంధ్ర - వినుకొండ : సేవ్ స్పర్రో నినాదంతో విజయవాడ స్ఫూర్తి శ్రీనివాస్ ఈ నెల 23న జాతీయ స్థాయిలో నిర్వహించిన చిత్రకళా పోటీలలో వినుకొండ సీనియర్ చిత్రకారులు వజ్రగిరి జెస్టిస్ వద్ద చిత్రకళా శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఎం.కాత్యాయనికి సీనియర్ స్టూడెంట్స్ విభాగంలో రెండవ బహుమతి లభించింది. జూనియర్ స్టూడెంట్స్ విభాగంలో మొదటి కన్సోలేషన్ బహుమతి జెస్టిస్ బ్యూలా దంపతుల కుమారుడు బెన్ జేసన్ కు మొదటి కన్సోలేషన్ బహుమతి లభించింది, జూనియర్ స్టూడెంట్స్ విభాగంలో ప్రత్యేక ప్రశంసా పత్రం ఆర్.చంద్రికకు లభించింది, జాతీయ స్థాయిలో బహుమతులు పొందిన విద్యార్థులను వినుకొండ ప్రముఖులు కళాకారులు, కవులు రచయితలు, లాయర్లు, ఉపాధ్యాయులు వివిధ కళా సంస్థల ప్రతినిధులు, విద్యార్థుల స్కూల్ యాజమాన్యం అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించి వినుకొండకు గొప్ప పేరు ప్రఖ్యాతులు తీసుకుని రావాలని అభిలషించారు.

చిలకలూరిపేట అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేయడానికి సీపీఐ సిద్ధం

– సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతివరప్రసాద్

విశాలాంధ్ర-చిలకలూరిపేట : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థిగా పల్నాడు జిల్లా చిలకలూరి పేట నియోజకవర్గం నుంచి సీపీఐ అభ్యర్థిగా పోటీ చేయు టకు సిద్ధంగా ఉన్నారని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అన్నారు. గురువారం పల్నాడు జిల్లా చిలకలూరిపేట సీపీఐ కార్యాలయంలో జరిగిన ఏరియా కమిటీ సమావేశానికి నాగభైరు రామసుబ్బాయమ్మ అధ్య క్షత వహించగా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా డుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో చిలకలూరిపేట నుంచి సీపీఐ అభ్యర్థిగా పోటీ చేయుటకు పట్టణం, రూరల్ గ్రామీణ ప్రాంత శాఖ సమావేశాలు జనరల్ బాడీలు నిర్వహించి ఏకాభిప్రాయంతో మంచి అభ్యర్థిని ఎన్నుకోవాలని రాష్ట్ర పార్టీ ఆదేశించినచో పోటీకి సిద్ధపడాలని కమిటీలో చర్చించి నిర్ణయించాలని తెలిపిన మీదట కమిటీ సభ్యులు ఏకాభిప్రాయంతో జనరల్ బాడీ సమావేశాల్లో మంచి అభ్యర్థిని ఎన్నుకుని పోటీ చేస్తామని తెలిపారని ఆయన అన్నారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ అత్యంత ప్రమాద కరమైన రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే ప్రభు త్వాలు ఉన్నాయని ఆయన విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తానన్న నరేంద్ర మోదీ ప్రత్యేక హోదా కాదు కదా కనీసం ప్రత్యేక నిధులు కూడా ఇవ్వలేదని రాష్ట్ర రాజధానికి, విశాఖ రైల్వే జోన్‌కు కడప స్టీల్ ఫ్యాక్టరీకి, వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక నిధులు ఇవ్వ కుండా ఆంధ్ర రాష్ట్రానికి ద్రోహం చేశారని ఆనాడు త్యాగాలతో ఏర్పాటు చేసుకున్న విశాఖ స్టీల్ ఫ్యాక్టరీని కార్పొరేట్ శక్తులకు అమ్మే ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్ర ప్రజలందరూ కూడా కేంద్రాన్ని వ్యతిరేకిస్తున్నప్పటికిని ఆ ప్రయత్నాలు మానుకోవడం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర రాజధాని అమరావతికి శంకు స్థాపన చేసిన మోదీ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మూడు రాజధానుల మూడుముక్కలాటకు లోపల ఒక మాట బయట ఒక మాట మాట్లాడుతున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తనకనుకూలమైన బీజేపీలో చేరిన రాజకీయ పార్టీలు ఎంత అవినీతి చేసినప్పటికిని ఎన్ని కుంభకోణాలలో ఉన్నప్పటికిని ఎన్ని క్రిమినల్ కేసులలో ఉన్నప్పటికి నీ వారు నీతివంతులుగాను బుద్ధిమంతులు గాను వారిపై ఎలాంటి చర్యలు ఉండవని, బీజేపీకి వ్యతిరేకంగా ప్రతిపక్ష రాజకీయాలలో ఉన్న రాజకీయ పార్టీలను ఆయా రాష్ట్రాలలో ఉన్న ప్రతిపక్ష రాజకీయ పార్టీలపై ఈడీ, సీబీఐ కేసులను అక్రమంగా బనాయిస్తూ వారిని జైలుకు పంపుతూ వారి ప్రభుత్వాలను అంబానీ, ఆదాని లాంటి కార్పొరేటర్ రంగాల డబ్బుతో కూల దోస్తు ప్రతిపక్ష పార్టీలను నిట్టనిలువునా చీలుస్తూ ప్రజలు అసహ్యించుకునే రాజకీ యాలు చేస్తూ తనకు అనుకూలమైన రాజకీయ విధానంతో అన్ని రాష్ట్రాలనూ వారి గుప్పెటలో పెట్టుకొనుటకు ప్రయత్నం చేస్తున్న నరేంద్ర మోదీ అమిత్ షాల పన్నాగాలను ప్రజలు గమనిస్తున్నారని, దేశంలో అరాచకంగా మతోన్మాదంతో దళిత మైనారిటీలను దుర్మార్గంగా అణిచివేస్తూ హత్యలు చేస్తూ మతాల మధ్య కులాల మధ్య వైషమ్యాలు రగిలిస్తూ దేశం మొత్తం తన గుప్పెట్లో ఉండే విధంగా భారతీయ జనతా పార్టీ చేస్తున్న దుర్మార్గమైన విధానా లను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇటువంటి పార్టీ మరలా గెలిస్తే దేశం విచ్ఛిన్నకర విధానాల పాలవుతుందని ప్రాంతీయ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు అనేవి లేకుండా తొక్కిపడేయాలనే బీజేపీ విధానాలను ప్రజలు ఎండగట్టా లని దేశంలో ఏక పార్టీగా భారతీయ జనతా పార్టీ ఉండా లనే బీజేపీ విధానాలను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిం చాలని కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ బీజేపీని దానిని అనుసరించే రాజకీయ పార్టీలను అధికార వైసీపీని వచ్చే ఎన్నికలలో చిత్తుచిత్తుగా ఓడించాలని ఆయన పిలుపు నిచ్చారు. సమావేశంలో సీపీఐ ఏరియా కమిటీ సభ్యులు పేలూరి రామారావు, తాళ్లూరి బాబురావు, దాసరి వర హాలు, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ షేక్‌సుభాని పాల్గొన్నారు.

ఇంటి నుండే ఓటు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వృద్ధులు, వికలాంగులు తమ ఇంటి నుండే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఎన్నికల సంఘం కల్పించింది. హోమ్ ఓటింగ్‌నకు సంబధి ంచిన నోటిఫికేషన్‌ను ఇటీవల ఎన్నికల సంఘం విడుదల చేసింది. దీని ప్రకారం 85 సంవత్సరాలు నిండిన వృద్ధులు, 60శాతం పైబడి అంగవైకల్యం కలిగినవారు దరఖాస్తు చేసుకొన వచ్చు. పల్నాడు జిల్లాలో ఈ ఎన్నికలకు ఇంటి నుండి ఓటు వేసే అర్హతను 85 సంవత్సరాల వయసు పైబడిన వారు 9937 మంది ఉన్నారు. వీరిలో పురుషులు 3,804 ఉండగా మహిళలు 6132 మంది ఉన్నారు. దివ్యంగులు జిల్లా వ్యాపితంగా 20123 మంది ఉండగా మహిళలు 8,148 కాగా పురుషులు 11,973గా ఉన్నారు. ఇప్పటి వరకు వీరంతా ఎన్నో కష్టాలతో పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసేవారు. వృద్ధులు, వికలాంగులకు ఎన్నికల్లో ఓటు వేయటం వ్యయ ప్రయాసగా ఉండేది. ప్రస్తుత ఎన్నిక నిబంధనలతో వీరికి పెద్ద ఊరట లభించింది.

దరఖాస్తు ఇలా : వృద్ధులు వికలాంగులు తాము ఇంటి నుండే ఓటు హక్కు వినియోగించుకునేందుకు ముందుగా ధరకాస్తు చేసుకోవాలి. వీరికి బి యల్ఓలు 12-డీ ఫారం అందచేస్తారు. వాటిని పూరించి మరలా వారికే అందజేయాలి. అలా వచ్చిన ధరకాస్తులను బిఎల్ఓలు ఎన్నిక రిటర్నింగ్ అధికారులకు అందచేస్తారు. వారు దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ధారించిన తరువాత వారికి పోస్టల్ బ్యాలెట్ అందచేస్తారు. ఇంటి నుండి ఓటు వేసే వారిని ముందుగా గుర్తించి వారికి సాధారణ ఎన్నిక తేదీ మే 13కు 10 రోజులు ముందుగా ఈ ప్రక్రియ పూర్తి చేస్తారు. ఎండలు ఒక ప్రక్క తీవ్రంగా ఉన్న తరుణంలో వృద్ధులకు వికలాంగులకు ఈ విధానం ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. తమ గృహాలలో 85 సంవత్సరాల పైబడిన వృద్ధులు, వికలాంగులు ఉంటే తప్పని సరిగా వారిచే దరఖాస్తు చేయించాలని ప్రత్యేకంగా విశాలాంధ్ర దినపత్రిక తరుపున విజ్ఞప్తి చేస్తున్నాం.

ప్రజలలో నమ్మకం పెంచడానికే ఈ కవాతు

విశాలాంధ్ర-వినుకొండ : రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా వినుకొండ నియోజక వర్గం లోని ప్రజలంతా తమ ఓటు హక్కును నిర్భయంగా ఓటు వేయడానికి ప్రజ లలో నమ్మకం కలిగించడా నికి రూట్ మార్చ్‌ను నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ వివిఎన్ వర్మ తెలిపారు. అలాగే సమస్యాత్మకత గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని రానున్న ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కు వినియో గించుకో వాలని, అలాగే ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిమిత్తం లోకల్ ఫోర్స్, సెంట్రల్ ఫోర్స్‌తో కలిపి గురువారం సాయంత్రం వినుకొండ పట్టణంలో కవాతు నిర్వహిం చామని తెలిపారు. ఈ రూట్ మార్చ్‌లో నరసరావుపేట డీఎస్పీ వి.ఎస్.ఎన్ వర్మ, పట్టణ సీఐ సాంబశివ రావు, రూరల్ సీఐ సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా గీతమ్స్ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక నరసరావుపేట రోడ్‌లోని గంగినేని కళ్యాణ మండపంలో గీతమ్స్ విద్యాసంస్థల గ్రాడ్యు యేషన్ డే వేడుకలు గురువారం నిర్వహించారు. గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా మండల విద్యాశాఖ అధికారి సయ్యద్ జఫ్రుల్లా మరియు అర్బన్ సీఐ సాంబశివరావు హాజర య్యారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు చక్కగా క్రమశిక్షణతో చదువుకో వడంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉంటుందన్నారు. ఉపాధ్యా యిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన బ్రహ్మారెడ్డి

విశాలాంధ్ర- కారంపూడి: మండలంలో టీడీపీ మాచర్ల ఎమ్మెల్యే అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి ఎన్నికల ప్రచారాన్ని గురువారం ప్రారంభించారు. అన్ని గ్రామాలలో పర్యటిస్తు ప్రజలతో మమేకమ వుతు వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలను పరిష్క రిస్తానంటూ హామీలని యిస్తున్నారు. తనదైన శైలిలో ఇంటింటికి తిరుగుతు టిడిపి పార్టీ యిచ్చిన సూపర్‌సిక్స్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించి తనను గెలిపించమని కోరుతున్నారు. ఆ ప్రచారంలో భాగంగా రాత్రి వేళ గ్రామాలలోనే నిద్రిస్తున్నారు.

14వ మైలు వద్ద చెక్ పోస్టు

విశాలాంధ్ర-అమరావతి: ఎలక్షన్ కోడ్ అమ లులో ఉన్నందున అమరావతి మండలం లేమల్లె గ్రామంలోని 14వ మైలు వద్ద ఇంటర్ డిస్టిక్ పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చెక్ పోస్టును గురువారం పెదకూరపాడు ఎలక్షన్ రిటర్నింగ్ ఆఫీసర్ శ్రీరాములు పర్యవేక్షించి సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. ఇందులో అమరావతి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఏ.వి. బ్రహ్మం, ఎస్సై పవన్ కుమార్, రంగారావు సిబ్బంది పాల్గొన్నారు.

దృఢమైన ప్రజాస్వామ్యానికై తప్పనిసరిగా ఓటు వేద్దాం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దృఢమైన ప్రజాస్వామ్యానికై తప్పనిసరిగా ఓటు వేద్దామని స్వీప్ సంస్థ నోడల్ అధికారి కెవీవీ సత్యన్నారాయణ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'నేను ఖచ్చితంగా ఓటేస్తాను' అంటూ ఓటరు చైతన్య సభ నిర్వహించారు. కెవీవీ సత్యన్నారాయణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు మనకు ఒక గౌరవమని, అది మనకు హక్కులు నిచ్చింద న్నారు. దానిని కాపాడే బాధ్యత మనది అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని పిలుపునిచ్చారు. అయిదేళ్ళు మనని పాలించే ప్రజాప్రతినిధిని ఎన్నుకోవా లంటే ఓటు వేయాలి అనే భావన అందరిలో ఉండాలని కోరారు. ఓటు వేయకుంటే మనల్ని మనం మోసం చేసుకోవటంతో పాటు ఇతరులకు సైతం నష్టం చేసిన వారిగా మిగులుతామని అందరూ గుర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ డైటీషియన్ బిక్షపతి, విశ్లేషకులు వీవీ రావ్, సదాశివం తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన తమ్మవరం టీడీపీ కార్యకర్తలు

విశాలాంధ్ర-పెదకూరపాడు : పెదకూరపాడు నియోజక వర్గంలో వైసీపీలో చేరికలు పెరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి నచ్చి.. ఎంతోమంది వైసీపీలో చేరుతున్నారు. పెదకూరపాడు మండల పరిధిలోని తమ్మవరం గ్రామానికి చెందిన టీడీపీ గుడేటి బసవయ్య, జగ్గవరపు భరత్, గుడేటి ఏసురత్నం, సందిగం పెద్దోడు తదితరులు వైసీపీలో చేరారు. ఎమ్మెల్యే శంకర్రావు స్వయంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైసీపీ గెలుపు కోసం అందరూ కలసి పనిచేయాలని సూచించారు. వైసీపీ కుటుం బంలో చేరిన ప్రతిఒక్కరికి తాను అండగా ఉంటానని.. ఎవరికి ఏ అవసరమొచ్చినా.. తాను ఉన్నాననే విషయం గుర్తుంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.సుబ్బా రావు, ఎంపీటీసీ సాంబశివరావు, ఆశీర్వాదం, బి.హనుమంత రావు, మాగులు అనిల్ కుమార్, యార్డ్ చైర్మన్ ఈ.సాంబిరెడ్డి, ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య చౌదరి పాల్గొన్నారు.

ప్రచారంలో దూకుడు పెంచిన కన్నా

విశాలాంధ్ర-సత్తెనపల్లి : సత్తెనపల్లి నియోజకవర్గ కూటమి అభ్యర్థి, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచారు. ప్రచారంలో మూడు పార్టీల మద్దతు కోరుతున్న కన్నాకు ప్రజల నుంచి మంచి ఆదరణ వస్తున్నది. ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు దుకాణాలను సందర్శించి వారి సమస్యలు స్వయంగా వింటున్నారు. సత్తెన పల్లి పట్టణం 9, 10వ వార్డులో ఎన్నికల ప్రచారంలో వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి కర పత్రాలు పంచి ఎన్నికల మేనిఫెస్టో గురించి తెలియజేసి తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. కన్నా మాట్లాడుతూ మహాశక్తి పేరుతో ప్రకటించిన పథకం ద్వారా తల్లికి వందనం కింద బిడ్డలను చదివించేందుకు ఒక్కొక్కరికి రూ.15 వేలు ఇవ్వను న్నారు. ఆడపడుచులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించను న్నారు. సాగు భారమై రైతన్నలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వారికి అండగా ఉండేందుకు సంవత్సరానికి రూ.20 వేలు ఆర్థిక సహాయం చేస్తామని వెల్లడించారు. 20 లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తామని, ఇంటింటికి ఉచితంగా రక్షిత తాగునీటి కల్పించను న్నారు. పేదరికం రూపుమాపేందుకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ప్రజలం దరూ కూడా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పాలన కావాలనుకుం టున్నారనీ వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఇచ్చే తీర్పే రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయిస్తుందన్నారు. కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ పట్టణ నాయకులు, దళిత, మైనారిటీ నాయకులు, మహిళా నాయకులు, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్వీప్ యాప్ ప్రచార రథాన్ని ప్రారంభించిన కలెక్టర్

విశాలాంధ్ర-మాచర్ల : త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగి ప్రతిఒక్కరు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి, జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అన్నారు. గురువారం తహశీ ల్దార్ కార్యాలయంలో స్వీప్ యాప్ ప్రచార రథాన్ని వారు ప్రారంభించారు. కలెక్టర్ శివశంకర్‌లోతేటి మాట్లాడుతూ మాచర్ల నియోజక వర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా జరగాలన్నారు. ప్రజలంతా సి విజిల్ యాప్‌ను డౌన్ లోడ్ చేసు కొని, యాప్‌పై అవగాహన పెంచుకోవాలని, సి విజిల్ యాప్‌లో ఎవరైనా ఫిర్యాదు చేస్తే 100 నిమిషాల్లో సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. విద్యార్థులతో ఏర్పాటు చేసిన చైతన్య రథ ర్యాలీ తహశీల్దార్ కార్యాలయం నుంచి ప్రారంభమై రింగ్ రోడ్డు వరకు సాగింది. కార్యక్రమంలో తహశీల్దార్ మంజునాథ రెడ్డి, మాచర్ల కమిషనర్ వెంకట దాసు, ఎంపీడీవో సరోజినీ దేవి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి : భాష్యం ప్రవీణ్

విశాలాంధ్ర-అమరావతి: మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని పెకూరపాడు నియో జకవర్గ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న భాష్యం ప్రవీణ్ అన్నారు. గురువారం మండల పరిధిలోనే అత్తలూరు గ్రామంలోని రామాలయంలో శ్రీరాముని కుటుంబ సమేత ంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పొన్నూరు ఉమ్మడి టిడిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ దంపతులు పూజలో పాల్గొన్నారు. టీడీపీ మండల అధ్యక్షులు మల్లాది విష్ణు, చేకూరి జాజిబాబు, పెనుముంచు రామకృష్ణ, భవిరిశెట్టి వెంకటేశ్వర్లు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో పలువురు చేరిక మండల కేంద్రమైన అమరావతి గ్రామ కాపు నాయకులు విన్నకోట సాంబశివరావు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. భాష్యం ప్రవీణ్ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటి పన్నులు వసూలు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-దుర్గి : మండలంలోని అన్ని పంచాయితీల్లో ఇంటి పన్ను వసూళ్లు వేగవంతం చేయాలని డివిజనల్ పంచాయతీ అధికారి పుట్టా రమణయ్య ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఇంటి పన్నులు వసూళ పై పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 31వ తేదీ లోపు వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జీఎల్ఎన్ గుప్తా, డీటీలు, గ్రేడ్-5 సెక్రటరీలు, డీఈవో మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

బలుసుపాడులో ఫీవర్ సర్వే చేసిన ఆరోగ్య సిబ్బంది

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని బలుసుపాడు గ్రామంలో డెంగ్యూ వ్యాధితో ఒకరు మృతి చెందిన సంఘటన నెలకొంది. ఏ విషయం తెలుసుకున్న 75 పీహెచ్సీ తాళ్లూరు ఆరోగ్య సిబ్బంది బలుసుపాడు గ్రామంలో పర్యటించారు. 240 కుటుంబాలను సర్వే చేశారు. డాక్టర్ వెలుగొండ రెడ్డి, దిలీప్ కుమార్, విజయకుమార్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా వాగుమట్టి తరలింపు

విశాలాంధ్ర-కారంపూడి: పట్టనంలోని నాగులేరు వాగులో మట్టిని అక్రమార్కులు అక్రమంగా ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. వాగులో స్థంబాల లోతులో జెసిబితో గుంతలు తీస్తు మట్టిని ప్రవైటు వెంచర్లకు తరలిస్తున్నారు. అక్రమ మైనింగ్ చేస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

భావితరాల భవిష్యత్ కోసం జగన్‌ను గెలిపించండి

విశాలాంధ్ర-సత్తెనపల్లి: భావితరాల భవిష్యత్తు మెరుగుపడాలన్నా, సంక్షేమ రాజ్యం కొనసాగా లన్న ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగనన్నను అఖండ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి, సత్తెనపల్లి వైసీపీ అభ్యర్థి అంబటి రాంబాబు కోరారు. గురువారం పట్టణంలో పెద కాలువ వద్ద నుండి ఆయన ప్రధాన రహదారిలో నివాసాలు, వ్యాపార దుకాణాలకు కరపత్రాలు అందిస్తూ ప్రచారాన్ని ప్రారంభించారు. ముం దుగా కాలువ వద్దనున్న వినాయకుడి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని ప్రారం భించారు. విశేష సంఖ్యలో నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు వెంటరాగా ఉత్సాహంగా అంబటి ఇంటింటికి తిరుగుతున్నారు.

టీడీపీలోకి భారీగా వలసలు

విశాలాంధ్ర-బొల్లాపల్లి : ఎన్నికలు సమీపిస్తున్న వేళ వినుకొండ తెలుగుదేశం పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయి. కూటమి ఉమ్మడి అభ్యర్థి జీవీ ఆంజనేయులు చేపడుతున్న ప్రతి కార్యక్రమం లోనూ వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు ఉంటున్నాయి. బొల్లాపల్లి మండలంలో పలు గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. గండిగనుములలో ఏకంగా 200 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. గండిగను ములలో జరిగిన కార్యక్రమంలో వీరంతా జీవీ ఆంజనేయులు, ఎంపీ లావు, మాజీ ఎమ్మెల్యే మక్కెన సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వా నించారు. వారితో పాటు గుట్లపల్లికి చెందిన 10 వైసీపీ కుటుంబాలు జీవీ సమక్షంలో తెలుగుదేశంలో పార్టీలో చేరాయి. రాష్ట్రం ప్రశాంతంగా ఉండాలన్న, అభివృద్ధి పథంలో దూసుకుపోవాలన్న ముఖ్యమంత్రిగా చంద్రబాబు అయితేనే సాధ్యమన్నారు. రాష్ట్ర ప్రజలంతా గుర్తించారని పేర్కొన్నారు. ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను మరోసారి ఆదరించాలని కోరారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు తగిన న్యాయం చేస్తామని అన్నారు.

వృద్ధురాలి హత్య

విశాలాంధ్ర- కారంపూడి: పట్టణ సరిహద్దులో ఉన్న పోతురాజుగుట్టలో నివాసముంటున్న వృద్ధురాలు మంగళ వారం రాత్రి హత్యకు గురైంది. స్థానికుల సమాచారం మేరకు ఆరె లక్ష్మమ్మ(65) ఓంటరిగా నివాసము ంటుంది. తను ఇంటిలో నుండి బయటికి రాకపోవడంతో బుధ వారం రాత్రి ఇరుగుపొరుగు వారు ఇంటిలోకి వెళ్లి చూడగా విగతజీవిగా పడి ఉందని వారు తెలిపారు. వెంటనే పోలీసులకు సమాచారమందిం చామని తెలిపారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కన్నా

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్ : సత్తెనపల్లి రూరల్ మండలం పెద్ద మక్కెన గ్రామంలో శ్రావణి హాస్పిటల్ వారిచే ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ మంత్రి, సత్తెనపల్లి నియోజకవర్గ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కన్నా మాట్లాడుతూ ముందుగా శ్రావణి హాస్పిటల్ యాజమాన్యానికి ఉచిత వైద్య పరీక్షలు అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎంతోమంది ప్రజలు తమ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహిస్తూ ఉంటారని సరైన సమయంలో వైద్య పరీక్షలు చేయించుకుంటే మన ఆరోగ్య పరిస్థితి బాగుంటుందన్నారు. అనంతరం డాక్టర్లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ప్రమాద బాధితుడిని పరామర్శించిన మంత్రి అంబటి

విశాలాంధ్ర-సత్తెనపల్లి : ముప్పాళ్ళ మండలం మాదల గ్రామానికి చెందిన దొండపాటి యువ రాజు పట్టణంలోని సంజనా స్పెషాలిటీ వైద్యశా లలో చికిత్స పొందుతుండగా రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు గురువారం పరామర్శించారు. జరిగిన సంఘటనను అడిగి తెలుసుకున్నారు. అతని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. పార్టీ ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని ఆయన ఆత్మస్థైర్యం కలిగించారు. వైద్యులతో మాట్లాడారు. మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించారు. యువరాజు ఇటీవల ట్రాక్టర్‌పై ఎండుగడ్డి తీసుకువస్తుండగా ఫణిదం గ్రామంలో రాత్రి సమయంలో విద్యుత్ తీగలు తగిలి ఎండుగడ్డి, ట్రాక్టరు దగ్ధమయ్యాయి. వాహన చోదకుడైన యువరాజు కూడా మంటల్లో చిక్కుకొని తీవ్రగాయాల పాలయ్యారు. డాక్టర్ శ్రీధర్ పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. మంత్రితో పాటు మాదల నాయకులు సైదా తదితరులున్నారు.

వైభవంగా శ్రీ మహంకాళి అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవం

విశాలాంధ్ర-నరసరావుపేట: భక్తులు కోరిన కోర్కెలు తీర్చే అమ్మ వారిగా ప్రసిద్ధికెక్కిన యిసప్పాలెం శ్రీ మహ ంకాలి అమ్మవారి దేవాలయం 49వ వార్షికోత్సవం సందర్భంగా తిరు నాళ్ళ మహోత్సవాన్ని భక్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. గణనాధునికి ప్రత్యేక పూజతో ప్రారంభమైన వేడుకలు శాస్త్రోక్తంగా జరిగాయి. అమ్మవారికి చండీహోమం నిర్వహించారు. తిరునాళ్ల మహో త్సవ సందర్భంగా ఆలయాన్ని అత్యంత శోభాయమానంగా వివిధ రకాల పూలతో అలంకరణ చేశారు. భక్తు లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈఓటి. సుధాకర్ రెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మన్ కొత్త సాంబశివరావు, కమిటీ సభ్యుల పర్యవేక్షణలో జరిగాయి.

క్రమ శిక్షణ విద్యార్థి విజయానికి సోపానం

విశాలాంధ్ర-రెంటచింతల : క్రమ శిక్షణ, దృఢ సంకల్పం విద్యార్థి విజ యానికి సోపానాలని ఎన్‌హెచ్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు నారాయణ పురం శ్రీనివాసరావు అన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాప కులు స్వర్గీయ నారాయణపురం హనుమంతరావు జయంతి ఉత్సవంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులు ఫౌండేషన్ సేవలు సద్వినియోగం చేసుకుని ఉన్నత విలువ లతో సమా జంలో రాణించాలని ఆకాంక్షించారు. పదోతరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగదు బహుమ తులు అందజేశారు. కార్యక్రమంలో పద్మావతి, చిన మొలకయ్య, పలువురు ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యా యులు, సిబ్బంది పాల్గొన్నారు.

బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర-మాచర్ల : బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆ పార్టీ సీని యర్ నాయకులు యనమల కేశవ రెడ్డి, విద్యా ధరణి మురళి, టౌన్ అధ్యక్షులు కొమెరా దుర్గారావు, జనసేన నాయకులు నక్షత్రపు ప్రసాద్ పట్టణంలోని 14వ వార్డులో పర్యటించారు. రాష్ట్ర ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారన్నారు. అభివృద్ధి సంక్షేమం టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో జూలకంటి బ్రహ్మారెడ్డి విజయం ఖాయమని, పేదల అభివృద్ధికి చంద్రబాబు తీసుకురానున్న సూపర్-6 పథకాలను గురించి మహిళలకు వివరించారు. మాచర్ల నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే ఒక్కసారి జూలకంటి బ్రహ్మారెడ్డిని గెలిపించాలని వార్డు ప్రజలను కోరినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో నర్రా గురవారెడ్డి, బోయ గోపిరెడ్డి, లెనిన్, కంభంపాటి చంటి, కొమరా లాల్ కృష్ణ, షేక్ మదిన్, శ్రీహరి, చందు, గండ్ల శీను తదితరులు పాల్గొన్నారు.